స్టీల్ ఉద్యోగులకు నూతన వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్ ఉద్యోగులకు నూతన వేతనాలు అమలు చేయాలని స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జాతీయ కార్యదర్శి లలిత్ మిశ్రా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయిన ఎన్.జె.సి.ఎస్. కన్వీనర్‌కు లేఖ రాశారు. ఆ వినతిపత్రాన్ని స్టీల్ సీఎండీకి కార్యాలయంలో అందజేశారు. సీఐటీయూ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ కార్మికులు అంకిత భావంతో పనిచేసి ఉత్పత్తి రికార్డులను సృష్టిస్తున్నారని తద్వారా పరిశ్రమ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగవుతోందని ఆయన వివరించారు. తక్షణం వేతనాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, అధ్యక్షులు వైటి దాస్, స్టీల్ సీఎండీ అత్తుల్ భట్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో కొత్త ఆలోచనల కోసం టఫే మాస్సే డైనాస్టార్ పోటీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వ్యవసాయరంగంలో కొత్త ఆలోచనలను, స్ఫూర్తివంత మైన పారిశ్రామిక తత్వాన్ని గుర్తించేందుకు మాస్సే డైనాస్టార్ - 2023 పోటీని ప్రారంభించినట్లు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్ (టఫె) ఒక ప్రకటనలో తెలిపింది. మాస్సె ఫెర్గూసన్ డైనా ట్రాక్ ట్రాక్టర్తో విభిన్నంగా మీరు ఏం చేయగలరు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పడంతో పాటు పోటీదారులు వ్యవసాయం కోసం వినూత్న పరిష్కారాలు, మెళకువలు, వ్యవసాయ కోసం డైనాట్రాక్ వినియోగం, సమాజాన్ని విస్తృత స్థాయిలో రూపాంతరీకరించడం వంటి అంశాలపై తమ ప్రత్యేకమైన, వినూత్నమైన ఆలోచనను పది నిమిషాలకు మించకుండా పంపాలని సూచించింది.

స్పేసెస్ డిగ్రీ కళాశాలలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో పాయకరావుపేట పోలీసులు ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసి ఉపయోగించుటపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ పి. అప్పలరాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల్లో అమ్మాయిలపై ఈవ్ టీజింగ్, సెక్సువల్ అరాస్మెంట్, సైబర్ క్రైమ్స్ తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఇటువంటి వాటి బారిన పడితే కళాశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్స్‌లో ఫిర్యాదు చేసి సమస్య పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.జోగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు, వైస్ ప్రిన్సిపాల్ పెనుగొండ సుబ్బారావు, ఏఎస్ఐ గోవిందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నూతన కమిటీలు

విశాలాంధ్ర - పద్మనాభం: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలుగు రాష్ట్రాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎం.రమణ తెలిపారు. ముందుగా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. భీమిలి నియోజకవర్గానికి ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిగామొలపర్తి పైడ్రా జును, పద్మనాభ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా కడితి ఈశ్వర రావును, పద్మనాభం ఉపాధ్యక్షులుగా దేవరపల్లి అప్పలరాజును, ఆనందపురం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ఎం.అప్పారావు, ఉపాధ్య క్షులుగా ఎల్.పైడ్రాజును, భీమిలి నియోజకవర్గం ప్రచార కార్యదర్శిగా ములపర్తి శంకరును, గ్రామ కమిటీల మెంబర్లుగా అనంతవరం గ్రామానికి కే రామును, గ్రామ ఉపాధ్యక్షులుగా జామి గోవింద రావును, గంధవరం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కింతాడ సింహాచలం, ఉపాధ్యక్షులుగా కొత్తల ముత్యాలు, విలాస్కాన్ పాలెం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా కడితి ముత్యాలు, కృష్ణాపురం గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులుగా మలపర్తి ఎర్రిబాబు ఎన్నికైనట్లు తెలిపారు.

ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కో ఆర్డినేటర్

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో మంగళవారం స్థానిక 50 పడకల ఆసుపత్రిని జిల్లా కోఆర్డినేటర్ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా రోగులు ఉన్న వార్డు, ఆపరేషన్ థియేటర్‌లు, ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సిబ్బంది మర్యాద పూర్వకంగా మాట్లాడాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జనర్ధాన్, ఈశ్వర ప్రసాద్, జయలక్ష్మి, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కారు...ద్విచక్ర వాహనం ఢీ

విశాలాంధ్ర - చింతపల్లి: కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని చౌడుపల్లి గ్రామానికి చెందిన కోరాబు రాహుల్ ద్విచక్ర వాహనంపై చింతపల్లి నుండి చౌడుపల్లి వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ఏ పి 39 ఏ డబ్ల్యూ 5868 నంబర్ గల కారు, ఏ పి 31 సీ ఆర్ 9198 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని కాఫీబోర్డు కార్యాలయం ఎదుట బలంగా ఢీకొన్న సంఘటన లో చౌడుపల్లి కి చెందిన యువకుడు రాహుల్ కారు కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకురాగా స్థానిక వైద్యాధికారిణి లావణ్య బాధితునికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శ్రీశ్రీ కవిత్వం ఓ విప్లవం



విశాలాంధ్ర - పెందుర్తి: శ్రీ శ్రీ కవిత్వం ఒక విప్లవం అని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. పెందుర్తి సిఐటియు కార్యాలయంలో రేడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులందర్నీ ఏకం చేయాలనే ఉద్దేశంతో ఆనాడు శ్రీశ్రీ కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. శ్రీశ్రీ పుస్తకాలను ప్రతీఒక్కరూ తప్పనిసరిగా చదవాలని సూచించారు. కాగా ఏయూ వీసీని వెంటనే సస్పెండ్ చేయాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి బి.రమణి, సిఐటియూ నాయకులు బీటీ మూర్తి, సూర్యప్రకాశ్, లక్ష్మణరావు, సతీష్, రెడ్డి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ గెలుపునకు కృషి

విశాలాంధ్ర - చీడికాడ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపునకు శక్తివంచన లేకుండా సాయశక్తుల కృషి చేస్తామని టిడిపి నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. ఆరు జిల్లాల పరిధిలో గల సీనియర్ నాయకులు ఇంచార్జిలు కార్యకర్తలను సమన్వయపరుస్తూ చిరంజీవి రావు గెలుపేలక్ష్యంగా పనిచేస్తామన్నారు.

రవిబాబుకు ఎమ్మెల్సీ పదవిపై హర్షం

విశాలాంధ్ర - అనంతగిరి: డాక్టర్ కుంభ రవి బాబుకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టడంపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుర్ర రామలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు విశాఖలో ఎమ్మెల్సీ రవిబాబు స్వగృహానికి రామలక్ష్మి దంపతులు చేరుకుని అభినందనలు తెలిపారు.

ఏజెన్సీలో లంపీ స్కిన్ వ్యాధి కలకలం

విశాలాంధ్ర - సీలేరు: ఏజన్సీలోని పలు గ్రామాల్లో పశువులకు లంపీ స్కిన్ వ్యాధి సోకడంతో పశువులు విలవిలలాడుతున్నాయి. జికెవీధి మండలం సీలేరు, దారకొండ ప్రాంతాల్లో పలు పశువులు ఈ వ్యాధి బారిన పడి మృత్యువాత పడ్డాయని పశువుల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దారకొండ, సీలేరులతో పాటు ఇతర గ్రామా ల్లో లంపీ స్కిన్ వ్యాధి లక్షణాలున్న పశువులకు సరైన వైద్య సేవలు అందించి వాటి ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. ఇతర పశువులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా అవసరమైన వ్యాక్సినేషన్ చేయించాలని కోరుతున్నారు.

గిడుతూరులో జగనన్న భూసర్వే

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో మంగళవారం జగనన్న భూసమగ్ర సర్వేను ఎంపీపీ రుత్తల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, మండల వైసీపీ నాయకులు పెట్ల భద్రాచలం, బాల, మండల వైసిపి నాయకులు పెట్ల భద్రాచలం, బాల, సర్వేయర్లు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు నలుగు సతీష్ పడాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయాన్ని కేంద్ర కాఫీ బోర్డు మెంబర్ కురుసా మహేశ్వరరావు ప్రారంభించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీఎన్ మాధవ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉతరాంధ్ర జోనల్ ఇంచార్జ్ సీనియర్ నాయకులు కురుసా రాజారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లకే బాలయ్య దొర, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్, జిల్లా నాయకులు వాసాది సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు బోయిని నూకరాజు, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - మల్కాపురం: విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ద్వారా బాధ్యతా యుతంగా మెలుగుతూ ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఐఎస్‌టీడీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీ చీఫ్ జనరల్ మేనేజర్ నగేష్ సూచించారు. జాతీయ నిర్వహణ దినోత్సవం సందర్భంగా గాయత్రీ విద్యా పరిషత్ ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్‌తో కలిసి లీడర్‌షిప్ స్కిల్స్‌పై సదస్సు ఏర్పాటు చేశారు. కెరీర్ సక్సెస్ కోసం లీడర్‌షిప్ స్కిల్స్‌పై అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రజనీ, డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సోమేశ్వరరావు, హెచ్‌ఓడీ ప్రొఫెసర్ కెఎస్ బోస్, అధ్యాపకులు, ఐఎస్‌టిడి విశాఖ చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు, గౌరవ కార్యదర్శి డాక్టర్ హేమ యడవల్లి, ఐఎస్‌టిడి సభ్యులు పాల్గొన్నారు.

నెహ్రూ అవార్డు గ్రహీత రాజశేఖర్‌కు సన్మానం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: నెహ్రూ అవార్డు గ్రహీత విద్యుత్ శాఖ ఈఎస్ అండ్ ఎఫ్ విభాగం ఏజీఎం రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ టీఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పులి వెంకట రమణా రెడ్డి, అధికార ప్రతినిధి బి.సత్యన్నారాయణ ఇరువురు కలిసి అవార్డు గ్రహీతకు దుశ్శాలువ కప్పారు. రాజశేఖర్ స్టీల్ ప్లాంట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు అప్పలరాజు, పోలాజీ, గుప్తా, వర్మ, శశిభూషణ్, హరిబాబు, గణపతిరెడ్డి, షరీఫ్, సన్యాసి నాయుడు, రాంబాబు, రామచంద్రరావు, రామారావు, కెవి రమణ, హేమ, రవి, నూకరాజు రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థిని ధన్విత మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: ఉర్రాడ బొడ్డపుట్టు గ్రామంలో ఎంపీపీ పాఠశాలల్లో విద్యుత్తు స్తంభం పడి విద్యార్థి మృతి చెందిన సంఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాల వద్ద మంగళవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రమేష్, సత్యనారాయణలు మాట్లాడుతూ విద్యుత్తు స్తంభం కూలి విద్యార్థి మృతికి కారణమైన వారిని కలెక్టర్ సస్పెండ్ చేసినా ఇప్పటికీ ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు.

పుస్తక పఠనంతో నవ సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: పుస్తక పఠనంతో నవ సమాజం నిర్మించవచ్చునని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట అప్పారావు అన్నారు. మంగళవారం రెడ్ బుక్ డే సందర్భంగా హరిపాలెం గ్రామంలో మహా కవి శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం పుస్తకంలో కవితలు, గేయాలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము, మండల కార్యదర్శి కూంద్రపు సోమునాయుడు, కె.రామ్‌కుమార్, కర్రి అప్పారావు, రామ సదాశివరావు, కణం నాయుడు, బుద్ధ రంగారావు, రవికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా కుంభ రవిబాబు

కుంభా రవిబాబు

విశాలాంధ్ర - అరకులోయ: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభ రవిబాబు పేరును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించడంతో మన్య ప్రాంతంలో వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం కనిపిస్తుంది. వాస్తవానికి వచ్చే సాధారణ ఎన్నికల్లో అరకు నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని డాక్టర్ కుంభ రవిబాబు భావిస్తున్నట్లు ఇక్కడ కథనాలు వినిపిస్తూ వచ్చాయి. ఇదిలా ఉండగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించడంతో ప్రస్తుత అరకులోయ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ టికెట్ తనకేనన్న నమ్మకంతో ఉంటూ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ గడపగడపకు ప్రభుత్వం పేరుతో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణలో లోలోపల భయం వెంటాడుతూనే ఉంది. ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు వచ్చే ఎన్నికల్లో వైసిపి టికెట్ రేసులో ఉంటారని బలమైన సంకేతాలు రావడంతో టికెట్ తనకు వస్తుందా లేదా అనే మీమాంసలో ఉన్నారు. ఈ కారణం వల్లే అరకులోయలో వైసీపీలో రెండు వర్గాలు ఉన్నాయనేది బహిరంగ సత్యం. ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబు వర్గం ఒకటైతే ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ వర్గం మరొకటి. దీంతో అరకు నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు కొంత ఆందోళనకు గురవుతూ వస్తున్నారు. దీనికి ఏ విధంగా చెక్ పెట్టాలా అని ఆలోచించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గవర్నర్ కోటలో కుంభ రవిబాబును ఎమ్మెల్సీగా ప్రకటించి తన చతురతను నిరూపించుకున్నారు. దీంతో ఇక వచ్చే

ఎమ్మెల్యే పాల్గుణకు తొలగిన అడ్డంకులు పూర్తిగా మారిన రాజకీయ సమీకరణాలు



చెట్టి పాల్గుణ

ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ టికెట్ కు ఎటువంటి డోకా ఉండదని ఆయన అభిమానులతో పాటు వైసిపి కార్యకర్తలు, నాయకులు భావిస్తున్నారు. కుంభ రవి బాబుకు ఎమ్మెల్సీ టికెట్ ప్రకటనతో ఆయన వర్గీయులు అభిమానులు సంబరాలు జరుపుకుంటుండగా, ఎమ్మెల్యే పాల్గుణ వర్గాలు సైతం ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 సీట్లు టార్గెట్‌గా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పథక రచన చేసి ముందుకు వెళుతున్నారని రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం చెప్పుకుంటున్నారు. ఇక వైసిపికి తిరిగేలేదని వచ్చే ప్రభుత్వం వైసీపీదేనని జోష్యం చెప్తున్నారు.

తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ జోలికొస్తే ఖబడ్దార్

వెంటనే లిక్విడేటర్‌ను రద్దు చేయాలి - టీడీపీ మాజీ ఎమ్మెల్యే పీలా

విశాలాంధ్ర - అనకాపల్లి: తుమ్మపాల వి.వి రమణ సుగర్ ఫ్యాక్టరీ ఆస్తుల జోలికి వస్తే ఊరుకునేది లేదని మాజీ ఎమ్మె ల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ హెచ్చరించారు. ప్రభుత్వం నియమించిన లిక్విడే టర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తుమ్మపాల ప్రధాన రహదారిపై బైటాయించి ఆందో ళన నిర్వహించారు. నిరసన చేస్తున్న వారిని బల వంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషనుకు తర లించారు. షుగర్ ఫ్యాక్టరీ అనేది పరిశ్రమే కాదు 13వేల మంది రైతుల జీవితాలు అని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ వచ్చి లిఖిత పూర్వకంగా హామి ఇచ్చేంత వరకు ఇక్కడ నుండి కదిలేది లేదన్నారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను దోచుకోవడానికి మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్ర పన్నారాని అన్నారు. సుగర్ ఫ్యాక్టరీకి 30 కోట్లు అప్పులను చూపించి 300 కోట్ల రూపా యల ఆస్తులను దోచుకునేందుకు మంత్రి అమ ర్నాథ్ ప్రయత్నిస్తున్నారన్నారు. ఫ్యాక్టరీ సర్వసభ్య సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కో ట్నీ బాలాజీ, మళ్ళ సురేంద్ర, కొణతాల శ్రీనివాసరావు, కర్రీ బాబీ, నడిపల్లి గణేష్, తలారి కాశీ నాయుడు, చదరం కాశీ, సబ్బవరపు గణేష్, పోలరపు త్రినాధ్, ఆకుల శ్రీను, చెక్కల శ్రీనివాస రావు, శెట్టి వెంకట రమణ, సందిన సునీల్, కొణతాల రత్న కుమారి, వేగి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలు ఆపకుంటే సమ్మె

మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు పడాల

విశాలాంధ్ర - విశాఖ: ఉద్యోగులు, రోగులను సమన్వయం చేస్తూ ఎటువంటి సమస్య తలెత్తకుండా బాధ్యతలు నిర్వహిస్తున్న రాధ అనే ఉద్యోగిని బదిలీ చేయడం అత్యంత దుర్మార్గమని మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా గౌరవ అధ్యక్షులు పడాల రమణ అన్నారు. ప్రభుత్వ విక్టోరియా హాస్పిటల్‌లో అక్రమ బదిలీలు ఆపాలని, సెక్యూరిటీ సూపర్ వైజర్ రాధ బదిలీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హాస్పిటల్ ప్రధాన గేటు ముందు ధర్నా జరిగింది. ఈ సందర్భంగా పడాల రమణ మాట్లాడుతూ శ్రమించి పనిచేస్తున్న కార్మిక సమస్యలను పరిష్కరించడం చేతకాని యాజమాన్యం కార్మికుల్లో తలలో నాలుకలా ఉన్న రాధని బదిలీ చేయడం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, చట్టపరమైన అన్ని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. అప్పారావు, బ్రాంచ్ సెక్రటరీ కె.రమేష్, రమణ, సత్యనారాయణ, భారతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర - నాతవరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్ గెలుపు కోసం కృషి చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం నాతవరం మండలం వికె.గూడెం, గునుపూడి, గొలుగొం డపేట, గుమ్ముగొండ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని పార్టీ అభ్యర్థి గెలుపునకు దోహదపడే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ పైల సునీల్, మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు, నాతవరం ఉప సర్పంచ్ అప్పలరాజు, అడిగర్ల నాయుడు, నాయుడు పాల్గొన్నారు.

మునగపాక: వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతి కార్యకర్త, నాయ కులు కృషి చేయాలని ఎలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నబాబురాజు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ కోరారు. మేజర్ పంచాయతీ మునగపాక వైసీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్య క్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. సుధాకరశర్మకి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: వైసీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతారామరాజు సుధాకర్‌ను 91,92 వార్డులలో అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు అన్నారు. గ్రేటర్ విశాఖ కుమారి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడారు. 92వ వార్డు గ్రామ కమిటీ సభ్యులు రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేప ట్టాలని వినతి అందించారు. కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, చుక్క పైడిరాజు రెడ్డి పాల్గొన్నారు.

యస్.రాయవరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపు ఖాయమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం మండలంలో కొరుప్రోలు గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 80 శాతం ఓట్లు వైసీపీ అభ్యర్థికి వచ్చే విధంగా పార్టీ నాయకులు సమన్వయంతో కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పాయకరావుపేట జెడ్పీటీసీ లంక సూరిబాబు, వైసీపీ నాయకులు దనిశెట్టి బాబూరావు, దగ్గుబల్లి సాయిబాబా, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, రామచంద్రరాజు, మాతా గురునాథరావు, గొర్ల బాబూరావు, సీరం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డుబ్రిగూడ: వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ ముమ్మర ప్రచారం చేశారు. మండలంలోని పోతంగి పంచాయతీ వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు శాంతి కుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసిపి మండల సీనియర్ నాయకులు గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు, నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పెదబయలు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఆయన పలువురు పట్టభద్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యావంతుడైన సుధాకర్‌ని గెలిపించడం వలన ఎల్లవేళల అందుబాటులో ఉంటూ గిరిజన నిరుద్యోగుల కొరకు శ్రమిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్, రాష్ట్ర కార్యదర్శి జె.సూర్యనారాయణ, స్థానిక జెడ్పీటీసీ కె.బొంజు బాబు, వైస్ ఎంపీపీ రాజబాబు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కే.సురేష్ కుమార్, సీనియర్ నాయకులు గంపరాయి సూరయ్య, కె.ఆనంతరావు, గంపరాయి అజయ్ కుమార్, గండేరు జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిశు మరణాలకు వైద్య ఆరోగ్య, ఐసీడీఎస్ సిబ్బంది బాధ్యత వహించాలి

విశాలాంధ్ర - పాడేరు: జిల్లాలో శిశు మరణాలు ఎక్కువగా ఉన్నాయని, అందుకు సంబంధిత వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రతి శిశు మరణం నమోదు కావాలని, మరణాలను విశ్లేశించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్త ప్రతి నెలా నాలుగు సార్లు బాలింతల ఇంటికి వెళ్లాలని, వారికి అవగాహన కల్పించాలని, వారు సందర్శించినట్లు ధృవపత్రం సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. నాటు మందులతో చనిపోతే సంబంధిత నాటు మందు ఇచ్చే వైద్యుడు భాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ, విశాఖపట్నం ఏఎన్ఎం శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ డా. సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి, అదనపు డిఎంహెచ్ఓ డా. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

అధ్వాన్నంగా రహదారి

విశాలాంధ్ర - ఆనందపురం: మండలం బంటు పల్లి వారి పంచాయతీ కాలనీ రోడ్ పూర్తిగా శిథిలమైంది. ఈ రోడ్ చందక వారి కల్లాల వరకు సుమారు 400 మీటర్ల మేరకు అధ్వాన్న స్థితిలో ఉంది. ఈ రోడ్ కోసం వార్తా పత్రికల్లో అనేక కథనాలు వచ్చినప్పటికీ అధికారులు గానీ, పాలకులు గానీ ఇంతవరకు స్పంది ంచలేదు. ఈ సమస్య పట్ల ప్రజలు అనేక మార్లు అధికారులకు మొరపెట్టుకున్నా రోడ్ అభివృద్ధి జరగటం లేదు. ఈ రోడ్‌పై పిల్లలు, పెద్దలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. నిత్యం ఎవరో ఒకరు రోడ్‌పై పడి గాయాలు తగిలించుకుని ఆసుపత్రి పాలవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆనందపురం జంక్షన్ నుండి సుమారు కిలోమీటర్ మేర రోడ్ అభివృద్ధి చేసి మిగిలిన రోడ్ అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసారు. ఈ జంక్షన్ నుండి 4 కిలోమీటర్లు దూరంలో ఉన్న మచ్చవానిపాలెంకు ప్రయాణించాలంటే ఈ శిధిలమైన రోడ్డు నుండే వెళ్లాల్సిన పరిస్థితి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును బాగు చేసి స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు రహదారి కష్టాలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

గీతంలో భట్నాగర్ జయంతి



విశాలాంధ్ర - మధురవాడ: సమాజహితానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు ఉపయోగపడాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ పేర్కొన్నారు. సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ 129వ జయంతి సందర్భంగా గీతం ఇనిస్టి ట్యూట్ ఆఫ్ సైన్స్‌లోని భట్నాగర్ ప్రయోగశాలల వద్ద మంగళవారం జరిగిన రీసెర్చర్స్‌డే కార్యక్రమంలో భట్నాగర్ విగ్రహానికి సైన్స్ డీన్ నివాళులర్పించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేదవతి పాల్గొని శాంతి స్వరూప్ భట్నాగర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - జికేవీధి: కొయ్యూరు మండలం యు.చీడిపాలెం పంచాయతీ జర్రిగొంది గ్రామంలో మంచినీటి సౌకర్యం లేక గ్రామప్రజలు ఊట నీరు తాగుతున్నారని మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా జర్రిగొంది గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. జర్రిగొంది గ్రామానికి సరైన రహదారి సౌకర్యం, బడి ఈడు పిల్లలు ఉన్నా స్కూల్ సౌకర్యం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జికేవీధి టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ
పత్రికా ప్రకటన

VMRDA-LAYOUT/APDPMS No.1167/0075/ LP/VMRDA/DPMS/2019 తేది: 14.02.2023.

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా శ్రీ.వల్లభా ఎస్టేట్స్ ప్రైవేటు లిమి టెడ్, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, నేరెళ్ళవలస గ్రామమునందలి సర్వే నెం. 77/3 నుండి 7, 77/15 నుండి 18 వరకు, 78/1 నుండి 5,78/6P, 78/8లో ఉన్న 43584.62 Sqm గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈకార్యాలయము ఆన్ లైన్ ఫైల్ లేఅవుట్/APDPMS నం.1167/ 0075/LP/ VMRDA/2019లో పరిశీలన నిమిత్తమై ఉన్నది. కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనా అభ్యంతరములు/ సలహాలు కలిగి ఉన్న యెడల ఈ ప్రకటన జారీచేసిన రోజు నుండి 7 రోజులు లోపు జి.వి.యం.సి. కార్యాలయమునకు రాతపూర్వకముగా తెలియజేయవలసు లేని యెడల ఎట్టి అభ్యంతరములు/ సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకోబడునని తెలియజేయడమైనది.

కమీషనర్, జి.వి.యం.సి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావు పేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792
ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన,
[Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002]

సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ జారీచేసిన డిమాండ్ నోటీసు తేది **06-05-2022** అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన ఒప్పందం (ల) ప్రకారం తదుపరి వడ్డీతో **తేది. 30-04-2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ॥ 25,76,316.12 పై॥లు (అక్షరములా ఇరవై ఐదు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల పదహారు రూపాయల పన్నెండు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత/హామీదారులు / తనఖాదారులు : (1) లేటు శ్రీ సంపతి** సుబ్బరామయ్య, డి.నెం.2-24-11, ఎల్‌ఐజి-బి-114, సెక్టార్-6, గుడి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. **2) శ్రీమతి సంపతి అంజమ్మ**, డి.నెం.2-24-11, ఎల్‌ఐజి-బి-114, సెక్టార్-6, గుడి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. **వారసులు : (1) శ్రీమతి సంపతి అంజమ్మ**, భర్త లేటు సంపతి సుబ్బరామయ్య, డి.నెం.2-24-11, ఎల్‌ఐజి-బి-114, సెక్టార్-6, గుడి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. **(2) శ్రీ సంపతి మధుసూధన్**, తండ్రి లేటు సంపతి సుబ్బరామయ్య, డి.నెం.2-24-11, ఎల్‌ఐజి-బి-114, సెక్టార్-6, గుడి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017. **(3) శ్రీమతి సంపతి పద్మజ**, తండ్రి లేటు లేటు సంపతి సుబ్బరామయ్య, డి.నెం.2-24-11, ఎల్‌ఐజి-బి-114, సెక్టార్-6, గుడి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017 వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు (హామీదారులు మరియు తనఖాదారులు) సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు (హామీదారులు మరియు తనఖాదారులు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు రూల్స్ 2002 యొక్క సెక్షన్13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తిపై **తేది. 20-2-2023**న భౌతిక స్వాధీనం తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **తేది. 31-01-2023 నాటికి రూ॥ 27,91,109.84 పై॥లు (అక్షరములా ఇరవై ఏడు లక్షల తొంభై ఒక్క వెయ్యి నూట తొమ్మిది రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** భవిష్య వడ్డీ మరియు ఖర్చుల నిమిత్తం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం నియమాలను అనుసరించి మీకు సంబంధింత కాలంలోగ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా ఋణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పెదవాల్తేరు గ్రామం, ఎస్.నెం. 12, ప్లాట్ నెం.ఎల్‌ఐజి-114/6 లో 167 చ॥గ॥ల స్థలం. హద్దులు : తూర్పు : ముప్పలవానిపాలెం లే అవుట్‌లోని ఎల్‌ఐజి స్థలం నెం. బి-115/6, దక్షిణం : 20 అ॥ల రోడ్, పడమర : ముప్పలవానిపాలెం లే అవుట్‌లోని ఎల్‌ఐజి స్థలం నెం. బి-113/6, ఉత్తరం : ముప్పలవానిపాలెం లే అవుట్‌లోని ఎల్‌ఐజి స్థలం నెం. బి-92/6.

తేది.20-02-2023
స్థలం : విశాఖపట్నం

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుండెలనిండా తెలుగు నిండి ఉండాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మన గుండెల నిండా తెలుగు నిండి ఉండాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ టీఎల్ఎన్ సభామందిరంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం, సమైక్య భారతి సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు 'అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం-తెలుగు ప్రాశస్త్యం'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భాషకు మరింత మాధుర్యాన్ని జోడించే దిశగా యువత పనిచేయాలన్నారు. భవిష్యత్ తరానికి భాషను అందించే బాధ్యత యువతపై ఉందన్నారు. మాతృభాషపై మక్కువతో వచ్చిన అందరికీ ప్రపంచ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు అంటూ వీసీ ప్రసాద రెడ్డి తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ ఏయూ కళలకు నిలయమన్నారు. తెగులు భాషకు ఇస్తున్న గౌరవంగా ఈ సదస్సు నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సమైక్య భారతి జాతీయ గౌరవ అధ్యక్షులు మూర్తి రేమెళ్ల, తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు శలాక రఘునాథ శర్మ, ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య కె.శ్రీనివాస్, సాలూరు వాసూ రావు, డాక్టర్ కె.రత్నశేఖర్, డాక్టర్ బూసి వెంకట స్వామి, డాక్టర్ ఏ.సీతారత్నం విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అతిథులను వర్సిటీ తరపున ఘనంగా సత్కరించారు.

పీడీఎఫ్ అభ్యర్థి డా.కొరెడ్ల రమాప్రభని గెలిపించాలి

విశాలాంధ్ర - యలమంచిలి /రాంబిల్లి: ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 250 ప్రజా సంఘాలు బలపర్చిన పి.డి.ఎఫ్. అభ్యర్థి డాక్టర్ కొరెడ్ల రమాప్రభను గెలిపించాలంటూ యలమంచిలి మున్సిపాలిటీ, రాంబిల్లిలలో ప్రజా సంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మంగళవారం యలమంచిలి మున్సిపాలిటీ సోమలింగపాలెం గ్రామ ంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, రాంబిల్లిలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు వారి సంఘాల నాయకులతో పాటు ఓటర్లను కలిసారు. ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మికుల శ్రేయస్సు కోసం తపనపడే వ్యక్తి రమాప్రభ అన్నారు. ఈ ప్రచార కార్య క్రమంలో కోరుబిల్లి సత్యనారాయణ, ఎల్లపు నూకినాయుడు, పరమేశ్వరరావు, డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.నారాయణరావు, సి.హెచ్.శివాజీ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చోడిపిల్లి గంగరాజు, డి.వై.ఎఫ్.ఐ నాయకులు నూకన్న, సిఐటీయు నాయకులు డి.కాశియ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీకి నిరాకరించిన గర్భిణి ఎస్సై కౌన్సిలింగ్‌తో ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర - సీలేరు: జికేవీధి మండలం గాలికొండ గ్రామానికి చెందిన గిల్లురి దేవి అనే నిండు గర్భిణీ ఆసుపత్రిలో పురుడు పోసుకునేందుకు నిరాకరించింది. స్థానిక వైద్య సిబ్బంది ఎంత చెప్పినా వినకపోవడంతో వారు సీలేరు ఎస్సై రామకృష్ణకు ఫోన్ ద్వారా తెలియజేశారు. దీంతో దేవి భర్తకు ఎస్సై ఫోన్‌లో కౌన్సిలింగ్ ఇప్పించి సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. దీంతో ఆమె పండింటి బిడ్డకు జన్మనిచ్చింది.

గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పడాలి

విశాలాంధ్ర - రాంబిల్లి: యలమంచిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నాడు ఎంపీపీ గొట్టిముక్కల శిరీషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అంశాలపై చర్చ జరిగిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నాదని గ్రామ ప్రజా ప్రతినిధులంతా సమన్వయంగా పనిచేస్తే నియోజకవర్గ పరిధిలోని ఉన్న అన్ని మండలాలకన్నా రాంబిల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించవచ్చన్నారు. అనంతరం పలు సమస్యలపై చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె. ఎస్.కొండలరావు, జెడ్పిటిసి నాగరాజు,ఎమ్మార్వో పి.భాగ్యవతి, వైస్ ఎంపిపి, ఎంపీటీసీలు,సర్పంచ్ లు,మాజీ మండల కన్వీనర్ జి.శ్రీనుబాబు, వివిధ విభాగాల గ్రామ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు శిక్షణ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలో స్థానిక శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మీరందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.సత్యనారాయణ, జడ్పీటిసీ ఎం.వెంకటలక్ష్మి, గాయత్రీదేవి, మండల వైసీపీ అధ్యక్షులు మత్స్ కొండం నాయుడు, మండల కన్వీనర్ లంకెల కళ్యాణం, మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, ఎంపీటీసీ విజయ కుమారి పాల్గొన్నారు.

రవిబాబుకు డుంబ్రిగుడ నేతలు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు కు గవర్నర్ కోట ద్వారా శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ)గా నియమిస్తూ ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం డుంబ్రిగుడ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు విశాఖ నగరంలోని రవిబాబు నివాసగృహాన్ని చేరుకుని నూతన ఎమ్మెల్సీ కుంబాకు సాలువాలతో సత్కరించడంతోపాటు పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి త్రినాథ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కంద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ కిముడు హరి, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ బురిడీ కొములు నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి గోపాల్, వైసిపి యువ నాయకుడు పరశురాం, కించమండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు తాంగుల రామదాసు, హరి బారికి రామనాయుడు, గొల్లూరి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర - విశాఖ : నిరంతరం అధ్యయనం, పుస్తక పఠనం మన జీవితంలో ఒక భాగం కావాలని మాజీ ఎమ్మెల్సీ ఎం వి ఎస్ శర్మ అన్నారు. రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం కార్యాలయంలో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం చదివి రెడ్ బుక్ డే ని నిర్వహించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు, వామపక్ష వాదులు, అభ్యుదయ వాదులు, కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి కృష్ణారావు అధ్యక్షత వహించారు.

వ్యక్తిత్వ వికాసంతో ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: వ్యక్తిత్వ వికాసంతో సులభతరంగా ఉద్యోగావకాసాలు సాధించవచ్చునని సెట్విన్ జిల్లా మేనేజర్ బి.నూకరాజు తెలిపారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కైట్స్ జూనియర్ & డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్స్పాండెంట్ రెడ్డి చిరంజీవి, రాంబిల్లి ఎన్జీఒ ఎస్.నూకరాజు, కైట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆడారి అప్పలనాయుడు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆడారి సన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుల ఆచూకీ లభ్యం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సరదాగా బోటుపై సముద్రంలోకి విహారానికి వెళ్లి బోటును నిలిపి స్నానానికి దూకడంతో కనిపించకుండా పోయిన ఇద్దరు యువకుల ఆచూకీ లభ్యమైంది. ఎక్కడైతే స్నానానికి దిగి అదృశ్యమైయ్యారో ఆ ప్రదేశంలోనే స్కూబా డైవర్లు యువకుల మృతదేహాలను గుర్తించారు. అప్పూఘర్‌కు చెందిన ఫైబర్ బోట్ డ్రైవర్ ఉమ్మిడి అనిల్ (25), మారుపల్లి ప్రవీణ్ (18) తమ ప్రాంతానికి చెందిన మరో 15 మందితో ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో బోటులో జాలరి ఎండాడ తీరం నుంచి సముద్రంలోకి వెళ్లారు. అక్కడ బోటును నిలిపివేసి, ప్రవీణ్ సముద్రంలో స్నానానికి దూకాడు. అయితే అతడు ఎంతసేపటికీ బయటకు రాక పోవడంతో అనిల్ కూడా దూకాడు. అతడు కూడా కనిపించకపోవడంతో బోటులో ఉన్నవారంతా ఆందోళనకు గురయ్యారు. ఈ మేరకు మంగళవారం స్కూబా డైవర్లకు అనీల్ ,ప్రవీణ్ ల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల్లో అనిల్‌కు నాలుగేళ్ల కిందట వివాహమై మూడేళ్ల కుమారుడు, తొమ్మిదినెలల కుమార్తె ఉన్నారు. ప్రవీణ్‌కు ఇంకా వివాహం కాలేదని స్థానికులు పేర్కొన్నారు.

మందుబాబులకు వినూత్న శిక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో మందు బాబులకు కోర్టు వినూత్న తీర్పు అందర్నీ ఆశ్చ ర్యానికి గురిచేసింది. గడిచిన మూడురోజుల్లో డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 52 మంది మందుబాబులను మంగ ళవారం కోర్టుకు హాజరుపరచగా విశాఖ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వినూత్న శిక్ష విధించారు. అందరూ బీచ్‌లో ఉన్న వ్యర్థాలను తొలగించాలని, బీచ్‌ను శుభ్ర పరచాలని ఆదేశాలు జారీ చేయడంతో హార్బర్ పోలీస్ స్టేషన్ సీఐ పర్యవేక్షణలో మందుబాబులంతా ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. కిక్ దిగే వరకు బీచ్ ఇసుకలో చెత్త కుప్పలు ఎత్తించి వారిలో మానసిక పరివర్తన కలిగించారు.

స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - దేవీపట్నం: దేవీపట్నం మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ ఏడాది పది పరీక్షలకు సిద్ధమౌతున్న కొత్తవీధి, మునినిగుంట, ఇందుకూరుపేట, దేవీపట్నం పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్య క్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పండా శ్రీనివాసరావు, కె.అరుణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తాగునీరు సరఫరా

విశాలాంధ్ర - మాకవరపాలెం: ఎట్టకేలకు గిడుతూరు తాగునీటి ప్రాజెక్టు ద్వారా మంగళవారం నుంచి తాగునీటిని సరఫరా చేశారు. ఇక్కడ వరాహానదిలో రక్షిత నీటి ప్రాజెక్టు నుంచి నిత్యం 26 గ్రామాలకు తాగునీరు అందుతోంది. వారం రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాగునీటిని పంపింగ్ చేసే మూడు మోటార్లు కాలిపోయాయి. ఈ నేపథ్యంలో మోటార్లను పూర్తి చేసి మంగళవారం నుంచి నీటిని సరఫరా చేశారు.

ఉన్నత విద్యపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.చిట్టిబాబు సహకారంతో ఎ.క్యూ.జె. కళాశాల వారి బృందం డా.పి.సుధారాణి(డైరెక్టర్) ఎల్.గోవిందరావు, డి.రవి ప్రకాశ్ ఉన్నత విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో గుడివాడ గ్రామంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయం ఐదవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. మంగళవారం ఆలయం వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణంను పురోహితుల ఆధ్వర్యంలో వేద మంత్రాలతో నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమాధాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎన్.వెంకటరాజు, శ్రీపతిరాజు, ఆలయ నిర్వాహకులు దంతులూరి అచ్చుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి

విశాలాంధ్ర - యస్.రాయవరం: రామకృష్ణ పరమ హంస వారి 188వ జయంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం వివేకానంద కాలనీ లో ఆలయం వద్ద రామకృష్ణ పరమహంస వారి జయంతి కోరుప్రోలు రమణ ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో సియ్యాదుల అచ్యుత్ కుమార్(నాని), సాగి రమాదేవి, మాడా రమణ, కొరిబిల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ధ్యానంపై ఆసక్తి

విశాలాంధ్ర -మునగపాక: ప్రపంచవ్యాప్తంగా ధ్యానంపై ఆసక్తి పెరుగుతుందని బుద్ధ సీఈఓ ప్రాజెక్ట్ అధినేత చంద్ర శేఖర్ అన్నారు. మండలంలో నాగులపల్లి చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని బుద్ధ సీఈవో ప్రాజెక్టు బృంద సభ్యులు మంగళవారం పరిశీలించారు. వారి ధ్యాన అనుభవాలు తెలియజేయడంతో పాటు ఈ ధ్యాన కేంద్రంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు గురించి తెలుసుకున్నారు. అనంతరం నాగులపల్లి మెయిన్ రోడ్డు పక్కన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నాగులపల్లి చంద్రశేఖర్ మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం గురువు సుజాత ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమాలను వారి అభినందించారు.

మాతృభాషా దినోత్సవం



విశాలాంధ్ర - చింతూరు: మాతృభాష రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చింతూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం అన్నారు. కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృ భాషలోనే మన సంస్కృతి, సంప్రదాయాలు అన్ని కలిసి ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకట్రావు, ఎస్.అప్పనమ్మ, డాక్టరు వై.పద్మ, జి.హారతి, కె.శకుంతల, వి.డి. రవికుమార్, కె.శైలజ, కె.శ్రీలక్ష్మి, కె.శ్రీదేవి, ఆర్.మౌనిక, పి.గౌతమి, జి.సాయికుమార్, వై. ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

పీఎం పాలెం: ఇస్కాఫ్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో

చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆచార్య వి.బాలమోహన్ దాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవడం అందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కాఫ్ రాష్ట్ర అధ్యక్షులు టిఎస్ సుకుమారన్, ఇస్కాఫ్ కార్యదర్శి పి. శ్యాంసుందర్, పాఠశాల హెచ్‌ఎం లు ఎం. రాంబాబు, ఏ జయప్రద విద్యార్థులు పాల్గొన్నారు.

గన్నవరం ఘటనతో ప్రజల్లో అభద్రత భావం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: గన్నవరం ఘటనతో రాష్ట్రంలో ప్రజలలో ఒకసారిగా అభద్రత భావం నెలకొందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మండిపడ్డారు. మంగళవారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గన్నవరం ఘటనతో ఆంధ్రా ప్రజానీకానికి ఓ అభద్రా భావం కలిగిందని, జగన్ ఓ శాడిస్ట్ దుర్మార్గుడు అనేది తెలిసిందని, జగన్ పాలన ఇలా ఉంటుందని ప్రజలు భావించలేదన్నారు. పోలీసుల సమక్షంలో ఇలా జరగడం దారుణం అని, దాడి చేస్తున్న దుండగులను పోలీసులు బ్రతిమాలుతున్నారని, మాపై కేసులు పెట్టడం ఎంత దారుణం అని, కేసు పెట్టేందుకు వెళ్లిన పట్టాభి ఏమయ్యారు అనేది పోలీసులు చెప్పాలన్నారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ వంశీ లాంటి వ్యక్తిని మరోసారి గెలవకుండా చూసే బాధ్యత గన్నవరం ప్రజలపై వుందని, ప్రజలు ఇలాంటి దుండగులకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వ వరపు రామారావు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, వార్డ్ అధ్యక్షుడు కాళ్ల శంకర్, మద్దిల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి

విశాలాంధ్ర - దేవీపట్నం: అర్హులైన యువతీ యువకులకు చిన్న పరిశ్రమల శాఖ ద్వారా దరఖాస్తులు సమర్పించిన వారికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గోనోరే పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ హాలులో ఏడు మండలాలకు సంబంధించిన బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే దరఖాస్తుదారులకు బ్యాంక్ సివిల్ స్కోర్‌ను బట్టి సబ్సిడీపై అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పరిశ్రమల శాఖ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ ఎ.శ్రీనివాసరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రవితేజ, బ్యాంకు మేనేజర్లు యం.శ్రీనివాసరావు, రాజ్ కిషోర్, డీపీఎంలు పరమేశ్వరరావు, అపర్ణ, పియంఇజిపి యాంకర్ పర్సన్ రామరాజు, ఏపీఎంలు అప్పారావు, శ్యాం కుమార్, మధు, జేమ్స్, సూరమ్మ, రాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు అందజేత: ఎస్పీ

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే రెండోవ విడతలో భాగంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసిన 110 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ గౌతమి శాలి మంగళవారం బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జరిగిన మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్‌పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 95052 00100కు వివరాలు తెలపడం ద్వారా లేదా పోలీసు మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్‌కి వెళ్ళి మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, ఇన్స్పెక్టర్లు నరసింహారావు, లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, ఐటి కోర్ ఎస్సై రఘు వర్మ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి నిధులు రూ.2కోట్లు స్వాహా

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని 17 పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా గ్రామాలలో సూచిక (నేమ్) బోర్డుల ఏర్పాటుకు 2020 ఏడాది నుంచి 2022 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి విడుదల చేసిన నిధులలో సుమారు రూ.2 కోట్ల నిధులు స్వాహా అయ్యాయని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 2020 ఏడాది నుంచి 2022 ఏడ వరకు గ్రామ పంచాయతీ జనరల్ బ్యాంకు ఖాతా, అదేవిధంగా గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతాలలో రూ 2 కోట్లు నిధులు జమ చేయడం జరిగిందని, ఆ నిధులతో నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు నేమ్ బోర్డ్స్ తూ తూ మంత్రంగా ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నారని, ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు సైతం శిథిలావస్థకు చేరాయని, మరి కొన్ని చోట్ల సూచిక (నేమ్) బోర్డ్స్ నామ మాత్రంగా కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. ఆ నిధుల ఖర్చుపై సమాచార హక్కు చట్టం లో తాను దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు సమాచారం ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ అధికారులపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులతో పాటు ఎస్టీ కమిషన్ చైర్మన్ ఫిర్యాదు చేస్తానని అన్నారు.

వార్డెన్ సస్పెండ్.. హెచ్‌ఎం బదిలీ

అధికారుల మొక్కుబడి చర్యలు

విశాలాంధ్ర - దేవీపట్నం: వరస మరణాలకు కారణమైన మునినిగుంట ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల వార్డెన్ సస్పెండ్ చేసి, ప్రధానోపాధ్యా యురాలను వేరే పాఠశాలకు బదిలీ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల వ్యవధిలో కచ్చులూరు గ్రామానికి చెందిన కానెం ఈశ్వరీదేవీ, పెనికిల పాడు గ్రామానికి చెందిన పూసం యమునా శ్రీ మృతితో అటు తల్లిదండ్రులు ఇటు గిరిజన సంఘం నాయకులు తీవ్ర ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే.

మిగిలిన విద్యార్థినీలను వారి తల్లిదండ్రులు అభద్రతా భావంతో వారి పిల్లలను హాస్టల్ నుంచి ఇళ్ళకు తీసుకు వెళ్ళి పోయారు. అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేసి హెచ్ ఎం ను బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు.

దుల్ల గోపికి ఘన సన్మానం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఫీల్డ్ మిషనరీ డిపార్ట్మెంట్లో గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల వెస్ట్ బెంగాల్ రాష్ట్రం ఖరగ్పూర్‌లో 42వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో డిస్కస్ త్రో, షాట్ పుట్, పోలో వాల్ట్, జావెల్లి త్రో, 4ఐ100 రిలే రన్నింగ్ రేస్‌లలో 5 మెడల్స్ సాధించినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ దుల్ల గోపిని హెచ్‌ఓడి వై సురేంద్ర కుమార్, జీఎం ఎం ఎస్ ఎన్ మూర్తి, డీజీఎం గంధం బాబురావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, వరసాల బాలకృష్ణ, ఎఫ్ ఎం డి గుర్తింపు యూనియన్ నాయకులు ఐ.శ్రీనివాస్, ఎఫ్ ఎం డి అధికారులు హెచ్ హనుమంతరావు, కె రతనబాబు, కె వి కృష్ణారావు, కార్తికేయ, ఏఐటీయూసీ నాయకులు టీవీ చలపతి, ఎం ఎర్రన్న, పాల రమణ, ఆర్ వి నారాయణ, రామాంజనేయ, రాజు, గుర్రాల అప్పన్న , సురేంద్ర, ఎం ఎల్ ఎన్ మూర్తి, దానబాల రాజేష్, ఏ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మా...మా జీతాలు ఇప్పించండి తల్లీ!

విశాలాంధ్ర - దేవీపట్నం: అమ్మవారికి భక్తులకు మధ్య వారధిగా ఉండే పూజారి... ఏడు నెలలుగా జీతాలు లేక అమ్మవారిని జీతాలు ఇప్పించమని వేడుకునే పరిస్థితి నెలకొంది. పవిత్ర గోదావరి నది ఒడ్డున వేంచేసిన చారిత్రాత్మక చరిత్ర ఉన్న గండి పోచమ్మ ఆలయంలో అర్చకులు ఇతర సిబ్బంది రమారమి పదిమంది వరకు ఉన్నారు. వీరికి గత ఏడెనిమిది నెలల నుంచి జీతభత్యాలు లేవు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఈ గుడికి గతంలో ఆదాయం బాగానే వచ్చేది. ఆలయానికి బ్యాంకు ఖాతాలో కూడా దండిగానే సొమ్ములు ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు పుణ్యమా అంటూ బ్యాక్ వాటర్ పెరగటంతో ఆలయం నీట మునిగి భక్తులు రాక గణనీయంగా తగ్గింది. ప్రభుత్వం భక్తులు రాక ఆదాయం లేక ఉద్యోగులకు జీతాలు ఎందుకు అనుకుందో ఏమో ఏడెనిమిది నెలలుగా ఆలయ అధికారులకు సిబ్బందికి జీతాలు ఇవ్వని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

నేడు ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ నామినేషన్

విశాలాంధ్ర - గాజువాక : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజ కవర్గం నుండి జనసేన మద్దతుతో, భాజపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న పివియన్ మాధవ్ బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు జిల్లా పార్టీ కార్యాలయానికి ఉదయం 8.30 గంటలకు రావలసినదిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ కోరారు. ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు,పార్టీ ముఖ్య నాయకులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొంటారన్నారు. బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ మదుకర్ జీ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలు ఎమ్మెల్సీ గా ఉన్న మాధవ్ ప్రజలతో మమేకమై సత్సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా, అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రజల మద్దతు కూడగట్టుకోవడం జరిగిందన్నారు.

సిటీ చాంఫియన్స్‌ను ప్రారంభించిన జోష్ టాక్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రాంతీయ కంటెంట్ అప్‌స్కిల్లింగ్ వేదిక జోష్ టాక్స్ ఇప్పుడు సిటీ చాంఫియన్స్‌ను ప్రారంభించింది. ప్రభావం చూపడంపై దృష్టి సారించిన పెట్టుబడుల సంస్థ ఒమిడ్యార్ నెట్‌వర్క్ ఇండియా (ఓఎన్ఐ) మద్దతు కలిగిన కార్యక్రమమిది. బహుళ మాధ్యమాల ద్వారా చేసే ప్రచారంతో, ఈ కార్యక్రమం ద్వారా అర్బన్ ఛేంజ్‌మేకర్స్ భారతీయ నగరాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోన్న గ్రాస్ రూట్ సంస్థలను కనుగొనడం, గుర్తించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకున్నారు. మార్చి 31, 2023 వరకూ దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నారు.

టూ వీలర్స్‌పై రుణాలు

విశాలాంధ్ర - పద్మనాభం: విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో ఉన్న కో-ఆపరేటివ్ సొసైటీలో టూ వీలర్స్‌పై రుణాలను ఇస్తున్నట్లు పి ఎ సి ఎస్ చైర్మన్ అప్పారావు తెలిపారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులు లబ్ధిదారులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా కొత్తగా నిర్మిస్తున్న ఇంటి మీద ఐదు సెంట్లు కన్నా ఎక్కువ భూమి ఉన్న రైతులకు అతి తక్కువ వడ్డీరేట్లతో రుణాలను ఇస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియపరిచారు.

స్వయం భూ శ్రీ గౌరీశ్వరునుకి పుష్పాంజలి

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్విత పురాణ చరిత్ర కలిగిన చోడవరం గంగా సమేత శ్రీ గౌరీశ్వరునికి మంగళవారం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పుష్ప యాగం (పుష్పాంజలి సేవ) నిర్వహించినట్లు దేవస్థానం చైర్మన్ గూనూరు వెంకట సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ చేతుల మీదుగా సినీ, టి.వి.కళాకారులకు సన్మానం చేస్తామని ఈ.ఓ. ఎస్.వి.వి.సత్య నారాయణ మూర్తి, ధర్మకర్తల పాలక మండలి సభ్యులు మండా శ్రీరామమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి శ్రీనివాస్, చలపతి రావు, వెంకట రావు, సహాయ అర్చకులు సంగీసా మహేష్, విఘ్నేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పరదేశిమాంబ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడలో శ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కులు చెల్లించుకున్నారు. వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురం అప్పలనాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామ నయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు తదితరులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం గుడి వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు రామారావు, చల్లా కనకారావు, సిరిపురపు రాజేష్, వర్రి హరి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భద్రతకై సమగ్ర చర్యలకై ఫిర్యాదు పెట్టె

విశాలాంధ్ర - రాంబిల్లి: పాఠశాల,కళాశాల స్థాయి విద్యార్థిని, విద్యార్థుల భద్రతే లక్ష్యంగా వారికి సురక్షితమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో సమగ్ర భద్రతా చర్యలలో భాగంగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు రాంబిల్లి ఎస్సై ధీనబంధు తెలిపారు. మంగళవారం రాంబిల్లి మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, లాలంకోడూరు, కేజీబీవి పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలున్నా ఒక కాగితంపై రాసి కంప్లైంట్ బాక్స్‌లో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్వానంగా లబ్బర్తి - డి.భీమవరం రహదారి

విశాలాంధ్ర - రాజ వొమ్మంగి: మండలంలోని లబ్బర్తి నుండి డి.భీమవరం మీదుగా అడ్డతీగల వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా మారడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ రహదారి రాళ్ల పైకితేలి గుంతలుమయంగా మారడంతో వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవు తున్నారని, అత్యవసర సమయాల్లో సమీప ఆసుపత్రులకు తీసుకు వెళ్లాలంటే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పేర్కొన్నారు. తక్షణం అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని లేకపోతే ఆయా గ్రామాల గిరిజనులను సమీకరించి ఆందోళన చేపదుతామని హెచ్చరించారు.